కిషన్‌నాయక్‌కు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పరామర్శ

శారద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

దేవరకొండ రూరల్ : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ తల్లి శారద ఇటీవల మృతి చెందారు. సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం కిషన్‌నాయక్ స్వగృహంలో శారద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, తిరుమలగిరి, ఎంపీపీ భగవాన్ బావోజీ, డిండి, దేవరకొండ జడ్పీటీసీ దేవేందర్‌రావు, సురేశ్ గౌడ్, టీవీ ఎన్‌రెడ్డి, నాయకులు హన్మంతు వెంకటేశ్ గౌడ్, గోవింద్‌యాదవ్, సుభాశ్ గౌడ్, కొండల్‌చారి, ఇద్దయ్య, తౌఫిక్‌ఖాద్రీ, అఫ్రోజ్, శ్రీధర్‌నాయక్, జానీ, రాజునాయక్, చిత్రం రమేశ్ పాల్గొన్నారు.

- దేవరకొండ : ఘర్షణ ఘటనలో జైలు శిక్ష అనుభవించిన మండలంలోని కొరుట్ల సర్పంచ్ మల్లారెడ్డి, చందంపేట బీఆర్ఎస్ నాయకుడు అనంతగిరి శుక్రవారం జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వారి నివాసాలకు వెళ్లి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అరాచకాలను బీఆర్ఎస్ నాయకులు తిప్పి కొట్టాలని వారు చెప్పారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి తదితరులున్నారు.

నకిరేకల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్/ కట్టంగూర్, డిసెంబర్ 29 : నకిరేకల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్, కట్టంగూర్ ఎంపీడీఓ కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి ప్రతి సంక్షేమ పథకం అందేలా చూడాలన్నారు. నకిరేకల్ మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోటు ఉండేలా చూస్తానన్నారు. తాసీల్దార్, ఎంపీడీఓలతో కలిసి అభివృద్ధి పనులపై, గ్యారంటీ పథకాలపై శాఖల వారీగా రివ్యూ సమావేశాలు నిర్వహించాలని ఎంపీపీని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మండలంలో మరమ్మతు చేపట్టిన రోడ్ల వివరాలు, కొత్త రోడ్లు ఎక్కడ అవసరమున్నాయో తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. కట్టంగూర్ మండల సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా హాజరైన సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎంపీపీలు బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు జెల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన సమావేశాల్లో ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాళ్, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు జాన్‌శాస్త్రి, ఎంపీఓ నాగలక్ష్మి, ఏపీఎం ప్రభాకర్, ఎంఈఓ నాగయ్య, సీడీపీఓ అంజుమ్, ఏఓ మల్లేశ్, ఏపీఓ రమణయ్య పాల్గొన్నారు. కట్టంగూర్ సమావేశంలో ఎంపీడీఓ పోరోళ్ల సునీత, తాసీల్దార్ స్వప్న, ఎంపీఓ పర్వేజ్, ఎంపీటీసీలు మాద యాదగిరి,సర్పంచులు సుంకరబోయిన వెంకన్న, గుర్రం సైదులు, వడ్డె సైదిరెడ్డి, ఐతగోని నారాయణ, చెనగోని సతీశ్, నర్సిరెడ్డి, గడుసు అనిత, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు పాల్గొన్నారు.

- చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు తేవడం ద్వారా ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటి సారి మున్సిపాలిటీకి వచ్చిన ఎమ్మెల్యేను చైర్మన్ వెంకట్‌రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు .

భిక్షం మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మల్లేశ్వరమ్మను దవాఖానలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి , డిసెంబర్ 29 : మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన జడ్పీటీసీ సలహాదారు ఇరుగు వెంకటయ్య తండ్రి ఇరుగు భిక్షం(78) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు భిక్షం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వేములపల్లి, మాడ్గులపల్లి పార్టీ మండలాలధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, సర్పంచ్ మజ్జిగపు పద్మాసుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేశ్‌గౌడ్, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తల్లికి ..

మిర్యాలగూడ : మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తల్లి మల్లేశ్వరమ్మకు ఈనెల 27న స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ జరిగింది. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శుక్రవారం దవాఖానకు వెళ్లి ఆమెను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఉన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వేములపల్లి, డిసెంబర్ 29: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మిర్యాలగూడ మండలం తడకమళ్లకు చెందిన తంగెళ్ల జానకిరెడ్డి, చెనగాని శ్రీనివాస్, జిల్లా రవి శుక్రవారం ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా రావులపెంట మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులతోపాటు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామపంచాయతీ ధృవీకరణ ఉంది. కావలసినవారు సంప్ర: సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-314396

FLAT FOR SALE
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

PLOT FOR SALE
★ 800 Sq.Yds (120x60) East Facing 30 Feet Road, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు అమ్మకమునకు కలదు. ఫోన్ : 6303025110, 9888808442
NT-000

లింకు డాక్యుమెంట్ పోయినది
★ మామిడి వెంకటనారాయణ తండ్రి వెంకయ్య నయానగర్, కోదాడ. డాక్యుమెంట్ నం. 4454/2021 SRO KODAD ద్వారా కొనుగోలు చేసాము. ఇట్టి దస్తావేజు ఒరిజనల్ లింకు డాక్యుమెంట్ నం. 1679/2008 కోదాడ లో ఒక జిరాక్స్ సెంటర్‌లో పోయినది. దొరికిన వారు సంప్ర: 7396854540
NT-310737

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రెండో రోజు కొనసాగిన ప్రజాపాలన
పాల్గొన్న ఎమ్మెల్యేలు వీరేశం, బాలూనాయక్, బీఎల్ఆర్, సామేల్

చిట్యాల: 5వ వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

దేవరకొండ: 11వ వార్డులో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

శాలిగౌరారం: ఉప్పలంచలో మట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నకిరేకల్/ కేతేపల్లి/ చిట్యాల , డిసెంబర్ 29 : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని 5, 14, 15, 16 వార్డులు, కేతేపల్లి మండలం కొప్పోలు, చిట్యాల మున్సిపాలిటీలోని 5వ వార్డులో, పేరెపల్లిల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనలో ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ఎవరూ ఆందోళన చెందవద్దని, అందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జనవరి 6 వరకు మొదటి విడుతగా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. లబ్ధిదారుల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, స్పెషల్ ఆఫీసర్లు విద్యాసాగర్, గౌతమ్ రాజ్, పాండునాయక్, సీఐ రాజశేఖర్, ఎస్ఐలు గోపికృష్ణ, కౌన్సిలర్లు యాసారపు లక్ష్మీవెంకన్న, గడ్డం స్వామి, వంటెపాక సోమలక్ష్మి, గర్షకోటి సైదులు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. కేతేపల్లిలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ చంతమళ్ల అశ్విని పాల్గొన్నారు.చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ లాజర్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్ జడల పూలమ్మాచినమల్లయ్య, పేరెపల్లి సర్పంచు అంతటి వెంకటేశ్, కాటం వెంకటేశం, ఎద్దులపురి క్రిష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

దేవరకొండ, డిసెంబర్ 29 : అర్హులందరికీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అందజేస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా దేవరకొండ 11వ వార్డులో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 20 వార్డుల్లో కౌంటర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కమిషనర్ వెంకటయ్య, నాయకులు పున్న వెంకటేస్వర్లు, సిరాజ్‌ఖాన్, బత్తుల అమర్, ఎండీ యూనుస్, నవీద్, కౌన్సిలర్లు గాజుల మురళి పాల్గొన్నారు.

పేదలకు పథకాల ఫలాలు అందేలా చూడాలి

మిర్యాలగూడ రూరల్ : ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు నిజమైె పేదలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే బత్తిని లక్ష్మారెడ్డి కోరారు.ప్రజా పాలనలో భాగంగా మండలంలోని తక్కెళ్లపహాడ్‌లో సభలో ఆయన మాట్లాడారు.ప్రజలు ఎవరు ఆందోళన చెంద వద్దని, అర్హులందరూ అవకాశం ఇచ్చిన 8 రోజుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కొత్త రేషన్ కార్డులు సంక్రాంతి తరువాత సంబంధిత శాఖ మంత్రి, సీఎం తో చర్చించి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : తక్కెళ్లపహాడ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ప్రజాసంక్షేమానికి ఆరు గ్యారెంటీలు

శాలిగౌరారం : ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ఉప్పలంచ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. అర్హులైన వారందరూ ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలు కూడా సమాచారం ఇచ్చి వారు కూడా దరఖాస్తు చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అంతకు ముందు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొదటి సారిగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సామేల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, మండల ప్రత్యేకాధికారి శశిధర్‌రెడ్డి, సర్పంచ్ బండారు మల్లయ్య, ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య, కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, చాడ సురేశ్‌రెడ్డి, దండ అశోక్‌రెడ్డి, నోముల జనార్దన్, భూపతి అంజయ్యగౌడ్, నిమ్మల మధు పాల్గొన్నారు.

- నల్లగొండ సిటీ: కనగల్ మండలం ఇస్లాంనగర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలనను నల్లగొండ ఆర్డీఓ రవి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ 5 గ్యారంటీలు అందుతాయన్నారు. మండలంలోని లింగాలగూడెం, బాబాసాహెబ్‌గూడెంలో కూడా దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కనగల్ ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, తాసీల్దార్ జ్యోతి ఎంపీఓ ముజీబుద్దీన్, ఎంపీపీ కరీం పాషా, సర్పంచులు హేమానాయక్,సుంకిరెడ్డి రమణారెడ్డి, వెంపటి ధనమ్మ బాబాసాయిగూడెం పాల్గొన్నారు.
- కట్టంగూర్ : మండలంలోని రామచంద్రపురం, పందనపల్లి గ్రామాల్లో శుక్రవారం రెండో రోజూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, సర్పంచులు, ఎంపీటీసీలు గద్దపాటి సీతమ్మ, మాద యాదగిరి, ప్రియాంక, నలమాద వీరమ్మ, పాలడుగు హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, కుంభం తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.
- చండూరు : పట్టణంలోని 3వ వార్డు లక్కినేనిగూడెంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆర్డీఓ దామోదర్‌రావు సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులను స్థానికంగా విచారణ జరిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ రవీందర్‌రెడ్డి, కమిషనర్ మణికరణ్, పర్యావరణ ఇంజినీర్ అరవిందర్‌రెడ్డి, ఉన్నారు.
- తిప్పర్తి :మండలంలోని మర్రిగూడ, దుప్పలపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 6వ వరకు దరఖాస్తులు చేసుకొవచ్చని ఎవరు ఇబ్బంది పడరాదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, సర్పంచులు సతీశ్, వంటెపాక సుశీల, ప్రత్యేకాధికారి భూమన్న పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి :మండలంలోని అక్కెనపల్లి, నెమ్మాని, శేరుబాయిగూడెం, ఎల్లారెడ్డి గూడెం గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. విడతలవారీగా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరిస్తున్నారు. ఎంపీడీఓ యాదగిరి, తాసీల్దార్ పద్మ పాల్గొన్నారు.
- మునుగోడు : మండలంలోని చీకటి మామిడి, కొంపల్లి, కచలాపురం గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ భాస్కర్‌గౌడ్, ఎంపీఓ సుమలత, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
- గట్టుప్పల్ : మండలంలోని శేరుగూడెం ప్రత్యేకాధికారి, తాసీల్దార్ లావణ్య ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
- పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. శుక్రవారం మండలంలోని అజ్మాపురం, పుట్టంగండి, అంగడిపేట, కేశంనేనిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.
- మాల్ : చింతపల్లి మండలం తక్కెళ్లపల్లిలో తాసీల్దార్ శంషోద్దీన్ శుక్రవారం దరఖాస్తు స్వీకరించారు. జనవరి 6 వరకు దరఖాస్తును తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు ఆయన వెంట ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి న్నారు.
- చందంపేట : మండలంలోని రేకులగడ్డ, ముర్పునూతల, మానావత్‌తండా, ముదుదండ్ల గ్రామాల్లో తహసీల్దార్ రాములు గ్రామ సభల్లో దరఖాస్తులను స్వీకరించారు. మండల వ్యాప్తంగా శుక్రవారం 459 మంది దరఖాస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, తాసీల్దార్ జానయ్య, ఏఈఓ ప్రవీణ్ కుమార్, సర్పంచులు లక్ష్మమ్మ, అనురాధ, లోక్యానాయక్, రామకృష్ణ, అంజయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, జగన్, రవి పాల్గొన్నారు.
- నేరెడుగొమ్ము మండలంలోని చిన్నమునిగల్, పెద్దమునిగల్, దాసర్లపల్లి గ్రామంలో లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అరుణమ్మ, ఎంపీడీఓ రూప్సీలక్ష్మి, పాల్గొన్నారు.
- నిడమనూరు : మండలంలో గుంటుక గూడెం, రాజన్న గూడెం, ఎర్రగూడెం, మారుపాక గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ పరిశీలించారు. గుంటుక గూడెం -170, రాజన్నగూడెం -390, ఎర్రగూడెం- 190, మారుపాక- 325 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, అధికారులు రషీద్, బోనగిరి రమేశ్, రాధాకృష్ణ, ఎంపీఓ పి.రామలింగయ్య, ఏఈ లు వరలక్ష్మి, గ్రీష్మ, వెంకటేశం, గిర్ధావర్ శశి కుమార్, సర్పంచులు పాల్గొన్నారు.
- హాలియా : హాలియా 12 వార్డుతో పాటు మండలంలోని పంటవానికుండ, నాయుడుపాలెం, పంటవానికుంటతండాలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ జయశ్రీ, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, సర్పంచులు తేర మణెమ్మ, సాలీ, చంద్రకళాకిరణ్ పాల్గొన్నారు.
- దామరచర్ల : మండలంలోని కల్లేపల్లి, బాలాజీనగర్, బండావత్‌తండా, గణేశ్‌పహాడ్‌లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు ఏర్పాటు చేశారు. దరఖాస్తులు నింపడంలో గ్రామస్తులు అయోమయానికి గురయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి, తాసీల్దార్ శంకర్‌నాయక్, అధికారులు పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.
- వేములపల్లి : మండలకేంద్రంలో ప్రజాపాలన అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, డీటీ నిర్మలాదేవి, ఏఓ రుషేంద్రమణి, ఏఈ చిన్నినాయక్ పాల్గొన్నారు.
- పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం లో ప్రజాపాలనలో దరఖాస్తులను మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె. విజయకుమారి, సర్పంచ్ చామకూరి చిన్నలింగారెడ్డి, ఎంపీటీసీ కత్తి మహాలక్ష్మి, సెక్రటరీ అనిల్ పాల్గొన్నారు.
- మర్రిగూడ : మండలంలోని ఖుదాభక్ష్‌పల్లి,శివన్న గూడెం,రాజపేట తండా, తిరుగండ్లపల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, తాసీల్దార్ బి.శ్రీనివాస్, డిప్యూటీ తాసీల్దార్ తారకారామన్, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్ రావు, సర్పంచులు ఆంబోతు సుధాకర్ నాయక్, చిట్యాల సబితాయాదగిరి రెడ్డి, ఎన్.సక్కుబాయి బిచ్చునాయక్, ఐతపాక జంగయ్య, ఎంపీటీసీ తుమ్మల వరప్రసాద్, ఏపీఎం హరి,ఏపీఓ వెంకటేశం పాల్గొన్నారు.
- త్రిపురారం : మండలంలోని అంజనపల్లి, లోక్యాతండా, డొంకతండా, సత్తెంపాడుతండా గ్రామాల్లో ప్రజాపాలనలో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, తాసీల్దార్ గాజుల ప్రమీల, పీఆర్ ఏఈ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, సూపరింటెండెంట్ సత్యప్రభ, ఎంపీఓ భిక్షం రాజు, ఏపీఓ శ్యామల, సర్పంచులు అవిరెండ్ల వీరయ్య, సేవానాయక్, హన్మంతునాయక్ పాల్గొన్నారు.

సగం కూడా రాని దరఖాస్తులు

నందికొండ : ప్రజాపాలనపై అధికారులు ప్రజలకు సరైనా అవగాహన కల్పించకపోవడం, దరఖాస్తుల స్వీకరణకు తగినంత సమయం లేకపోవడంతో దరఖాస్తులు పూర్తి స్థాయిలో రావడం లేదు. నందికొండ మున్సిపాలిటీలో రెండు రోజులుగా వార్డుల్లో సభలు నిర్వహిస్తున్నారు. అయితే ఆయా వార్డుల్లో ప్రజలు సగం కంటే తక్కువ మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. మొదటి రోజు 1, 2 వార్డుల్లో 845 మంది దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా కేవలం 230 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. రెండో రోజు కూడ 3, 4వ వార్డుల్లో 3వ వార్డులో 327 గాను 89, 4వ వార్డులో 350 గాను 130 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. కమిషనర్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలనలో మూడవ వార్డులో కౌన్సిలర్ నాగశిరీషామోహన్‌నాయక్ 4వ వార్డులో వైస్ చైర్మన్ మందరఘువీ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో కనిపించని ఎమ్మెల్యే

హాలియా :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించాల్సింది ఎమ్మెల్యేనే . కానీ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి మొదటి రోజు ప్రజా పాలన ప్రారంభించడానికి హాజరు కాలేదు. రెండో రోజూ సైతం డుమ్మా కొట్టారు. ఎమ్మెల్యే స్థానికంగా నివాసం ఉండకుండా హైదరాబాద్‌కే పరిమితమయ్యారు. కాగా అధికారులు కూడ ప్రజా సమస్యలను నివృత్తి చేయడం లేదు. దాంతో నిరక్షరాస్యులు దరఖాస్తు ఫారం నింపేందుకు నానా ఇబ్బంది పడుతున్నారు.

దరఖాస్తులు అందక ప్రజల ఇబ్బందులు

త్రిపురారం : ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు ఫారాల కోసం ప్రజలు గ్రామపంచాయతీల వద్దకు వెళ్లగా అక్కడ సరిపోను లేకపోవడంతో ప్రజలు, అధికారులకు మధ్య వాదన జరుగుతున్నది. 1000 నివాస గృహాలు ఉన్న గ్రామాలకు కూడా 200, 300 దరఖాస్తు పత్రాలు మాత్రమే అందాయని అధికారులు చెప్పుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుంటే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రాగ్యానాయక్‌కు ఎమ్మెల్యే బీఎల్ఆర్ నివాళి

మిర్యాలగూడ, డిసెంబర్ 29: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ 22వ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భారతీరాగ్యానాయక్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకుడు స్కైలాబ్‌నాయక్, దామరచర్ల ఎంపీపీ నందిని, నాయకులు పాల్గొన్నారు.

హాలియా :అఖిల భారత గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హాలియాలో మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ 22వ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా హాలియా ప్రధాన సెంటర్‌లో రాగ్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాణావత్ బాబురావు నాయక్, అంగోతు భగవాన్ నాయక్, కేతావత్ భిక్షానాయక్, డాక్టర్ రవినాయక్, సక్రునాయక్,రవినాయక్ పాల్గొన్నారు.

కోటయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాళి


కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండరూరల్ , డిసెంబర్ 29 : మండలంలోని అంబటోనిగూడేనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సోర్సుకొటయ్య శుక్రవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోటయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్వీ రాష్ట్రనాయకులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, హరి కృష్ణ, బాలు, వెంకటయ్య, సురేందర్, సైదులు, ఇద్దయ్య పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కటికర్ల సవారి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శుక్రవారం సవారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో ఇటీవల మృతి చెందిన బుషిపాక లక్ష్మమ్మ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, సర్పంచ్ మేకల సాయమ్మాకాశన్న, ఎంపీటీసీ వెంకటయ్య, గిరమోని శ్రీనివాసులు, పున్నలింగమయ్య, శ్రీనివాస్‌గౌడ్, రవిచౌహాన్, ఈశ్వర్, కలీం, తిరుపతయ్య, బాసిత్, రషీద్, పీర్‌మహ్మద్ పాల్గొన్నారు.

సఖితో సత్వర న్యాయం

నల్లగొండ, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ మహిళా, శిశు, వికలాంగుల శాఖల ఆధ్వర్యంలో బాలికల మహిళల లైంగిక వేధింపులపై బాలల పరిరక్షణ విభాగం, పోలీస్ శాఖ, సఖి సిబ్బందితో శుక్రవారం సమన్వయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ గృహ హింస చట్టం, ఫోక్సో , మహిళలు, బాలికలకు సం బంధించిన ఏ విధమైన కేసులు వచ్చినా అన్ని శాఖల సమన్వయంతో ఒకే చోట సత్వర న్యాయం జరిగేలాగా కలిసి త్వరగా పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. ఇందుకు అనుగుణంగా కలిసి పనిచేయడం ద్వారా బాధితులకు నమ్మకాన్ని పెంపొందించడం కోసం కలిసి పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బాల రక్ష కోఆర్డినేటర్ హరిత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి గణేశ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ, పోలీస్ సిబ్బంది, కౌన్సిలర్ నాగమణి పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ విష్ణుకు నివాళి

విష్ణుకునివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్,కౌన్సిలర్లు, సిబ్బంది

మిర్యాలగూడటౌన్, డిసెంబర్ 29 : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు(విష్ణు) చిత్రపటానికి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ భార్గవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మెప్మా పీడీ వై.కరుణాకర్, డీఈ సాయిలక్ష్మి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

స్వాతి (ఫైల్)

త్రిపురారం, డిసెంబర్ 29: మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది. ఎస్ఐ వీర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాబుసాయిపేట గ్రామానికి చెందిన కొండమీది సైదులు నాలుగో కుమార్తె స్వాతి (31)కి నిడమనూరు మండలం ఇండ్లకోటయ్యగూడెం గ్రామానికి చెందిన ఉదయగిరి నారాయణతో ఏడేండ్ల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య విభేదాల వల్ల నాలుగేండ్లుగా స్వాతి తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. గురువారం రాత్రి స్వాతి భర్త ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్వాతి ఎంతసేపటికి నిద్రలేవకపోవడంతో చనిపోయినట్లు గుర్తించారు. స్వాతి తండ్రి సైదులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. హాలియా సీఐ గాంధీ, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి చేరుకొని అక్కడ చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజా పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- నల్లగొండ మండల సమావేశంలో ఎంపీపీ సుమన్

నల్లగొండ రూరల్, డిసెంబర్ 29 : ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనపై గ్రామాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ,ప్రజా ప్రతినిధులకు ఎంపీపీ మనిమద్దె సుమన్ కోరారు. నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య సమస్య లేకుండా చూడలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జిల్లేపల్లి రమేశ్, ఎంపీఓ జూలకంటి మాధవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షఫీయోద్దీన్, ఏఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి , సందీప్‌రెడ్డి, సర్పంచులు బైరెడ్డి వెంకట్‌రెడ్డి, నర్సింహ, వెంకన్నయాదవ్, ఉపేంద్రచారి పాల్గొన్నారు.